
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.5 కనిష్ఠం 10.2
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
గురువారం 20 నవంబరు 2025





తాండూర్‌లో ప్లాంటేషన్‌ను తనిఖీ చేస్తున్న అటవీశాఖ అధికారులు

మొక్కలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

నాగిరెడ్డిపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట అటవీ శాఖ రేంజ్ పరిధిలోని తాండూర్, రామాయపల్లి గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లను బుధవారం రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. రాష్ట్ర విజిలెన్స్ రేంజ్ అధికారి వీరేశం ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. నాగిరెడ్డిపేట రేంజ్ పరిధిలోని తాండూర్ గేట్ వద్ద 2023-24 సంవత్సరంలో 10 హెక్టార్లలో వివిధ రకాలకు చెందిన 11,100 మొక్కలను ప్లాంటేషన్ చేశారు. రామాయపల్లి గ్రామం వద్ద 2024-25 సంవత్సరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 10 హెక్టార్లలో వివిధ రకాలకు చెందిన 11,100 మొక్కలను ప్లాంటేషన్ చేశారు. దీంతో అటవీశాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ చేసిన మొక్కల పెరుగుదల ఏ విధంగా ఉందనే విషయమై పరిశీలించేందుకు రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు చేసింది. నాటిన మొక్కలు బాగా పెరిగేలా తగు చర్యలు చేపట్టాలని వారు అధికారులను ఆదేశించారు. అనంతరం మాల్తుమ్మెద గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విజిలెన్స్ రేంజ్ అధికారి వీరేశం, డిప్యూటీ రేంజ్ అధికారి శశి, సెక్షన్ అధికారి మంజులతో పాటు నాగిరెడ్డిపేట అటవీశాఖ రేంజ్ అధికారి వాసుదేవ్, డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్, బీట్ అధికారులు నస్రీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణే భావితరాలకు బంగారు భవిష్యత్తు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి



మాట్లాడుతున్న టి. నాగరాణి

కామారెడ్డి టౌన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): బాలలను సురక్షిత వాతావరణంలో పెరిగేలా కృషి చేస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం మనందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సాధన స్వచ్ఛంద సంస్థ, మహిళ శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా బాలల సంరక్షణపై పారా లీగల్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మికులు నిర్మూలన, బాలికలపై లైంగిక వేధింపులు, పోక్సో కేసులు, బాలల అక్రమ రవాణా అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వర కు బాలల సంరక్షణ కోసం పని చేస్తున్న అధికారులు, వ్యవస్థలపై వాటి పనితీరుపై బాల ల సంరక్షణ అధికారులు అవగాహన కల్పించారు. చిన్నపిల్లల సంరక్షణ కోసం బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి స్రవంతి, సాధన స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, సభ్యులు సంధ్యారాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత, జిల్లాలోని పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

కామారెడ్డి టౌన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని బుధవారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదలకు అండగా నిలుస్తు వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. కాంగ్రెస్‌లోని ప్రతీ నాయకుడు ఆమె ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, అశోక్‌రెడ్డి, గుడుగుల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, కన్నయ్య, ప్రసాద్, లడ్డు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌లో సత్తాచాటిన విద్యార్థులు

రామారెడ్డి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఈ నెల 14 నుంచి 16 వరకు నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడల్లో రామారెడ్డి స్థానిక పాఠశాల విద్యార్థులు అండర్-17 విభాగంలో ప్రతిభ చూపినట్లు పాఠశాల హెచ్‌ఎం వేణుమాధవ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలలోని పది మంది విద్యార్థులు బార్గవ్‌రాం, తేజేశ్వర్, అరుణ్ కుమార్, తేజశ్రీ, వైష్ణవి, లతిక, రుచిక, దీక్ష, సంజన, వైష్ణవీ ఈ క్రీడల్లో పాల్గొని మంచి ప్రతిభ చూపినట్లు తెలిపారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లింగం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాయా'కాంటా'

- రైస్‌మిల్లుల్లో ధాన్యం తూకంలో తేడాలు
- క్వింటాళ్ల మేర తక్కువ చూపుతున్న వైనం

7

పంచాయతీ పోరుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఇటీవల క్యాబినెట్‌లోనూ మంత్రివర్గం ఎన్నికలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు జోష్‌తో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లి, తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక ఎన్నికలపై ఇటీవల ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబరులో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పల్లెల్లో మరోసారి ఎన్నికల హడావిడి మొదలయింది.



పంచాయతీ పోరుకు సిద్ధం

- వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం
- పాత రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలు
- పంచాయతీ తర్వాతే పరిషత్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా యంత్రాంగం
- పల్లెల్లో మళ్లీ మొదలైన ఎన్నికల సందడి

కామారెడ్డి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ పోరుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఇటీవల క్యాబినెట్ లోనూ మంత్రివర్గం ఎన్నికలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు జోష్‌తో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లి, తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక ఎన్నికల పై ఇటీవల ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. డిసెంబరులో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పల్లెల్లో మరోసారి ఎన్నికల హడావిడి మొదలయింది.

మొదట పంచాయతీ.. తర్వాతే పరిషత్

గత నెల రోజుల క్రితం విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్లు మొదట పరిషత్ ఎన్నికలు తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. మారిన పరిస్థితుల్లో మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించి, తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైకోర్టులో సైతం గ్రామ పంచాయతీ ఎన్నికలపైనే కేసు ఉండడంతో రిజర్వేషన్ల చిక్కులను తొలగించి ప్రభుత్వం ఎన్నికలకు ఫోస్ ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 532 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

పాత రిజర్వేషన్ల ప్రకారమే..

కోర్టు రిజర్వేషన్లపై స్టే విధించడం, ఈనెల 24లోపు ఎన్నికల నిర్వహణ ఎప్పుడూ చేపడతారో హైకోర్టుకు తేలాల్సి ఉండడంతో కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీ మేరకు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎన్నికలకు సిద్ధమవుతోంది. 2019లో స్థానిక సంస్థల్లో వివిధ సామాజిక వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలకు పోయే అవకాశాలు ఉన్నాయి. ఆయా రిజర్వేషన్ల ప్రకారం అయితే మరోసారి రిజర్వేషన్లను మార్చి ప్రకటించాల్సి ఉంటుంది. గత నెల రోజుల క్రితం ప్రకటించిన రిజర్వేషన్లు ప్రకారం కాకుండా గతంలోని రిజర్వేషన్ల అనుగుణంగానే ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా యంత్రాంగం సన్నద్ధం

స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండడంతో ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటికే వార్డుల పునర్విభజన, ఓటరు జాబితా, ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ పూర్తయింది. బ్యాలెట్ పేపర్లు, సిబ్బంది, నోడల్ అధికారుల కేటాయింపు, రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. రెండు విడతలుగా ఆర్వోలు, పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చారు. సర్పంచులకు గులాబీ రంగు, వార్డు మెంబర్లకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లను ముద్రించేందుకు సిద్ధంగా ఉంచారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కేటాయింపుపై పలువురు హైకోర్టుకు పోవడంతో స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.

కుంటుపడిన పంచాయతీల పాలన

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా (మిగతా 8లో..)

నేడు కామారెడ్డికి ఇన్‌చార్జి మంత్రి సీతక్క రాక

కామారెడ్డి టౌన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాకు గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు రానున్నారు. ఉదయం భిక్కనూర్ మండలంలోని మార్కెట్ కమిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టి అక్కడి నుంచి ఇందిరాగాంధీ స్టేడియంకు రానున్నారు. ఇండోర్ స్టేడియం ప్రారంభం, కామారెడ్డి మార్కెట్ కమిటిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు,గ్రంథాలయ జాతీయ వారోత్సవాల కార్యక్రమానికి హజరు, ఇల్చిపూర్ లోని వృద్ధాశ్రమం ప్రారంభం అనంతరం తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

నిజాంసాగర్ వరద గేట్ల మూసివేత

నిజాంసాగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు 84రోజుల అనంతరం నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం వరద గేట్లను మూసివేశారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు 314.5 టీఎంసీల నీరు వచ్చి చేరగా 293 టీఎంసీల నీటిని ప్రాజెక్టు నుండి మంజీరా నదిలోకి గేట్ల ద్వారా వదిలారు. ప్రాజెక్టు నిర్మించిన నాటి నుండి ప్రాజెక్టు నుండి 293 టీఎంసీల నీటిని విడుదల చేయడం ఇదే ప్రథమం. ప్రస్తుతం ప్రాజెక్టులో 1405 అడుగుల నీరు నీల్వ ఉంది.



స్కీంల పేరిట స్కాం

- మళ్లీ మొదలైన లక్కీడ్రాలు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాలు
- రాజంపేట మండలంలో రెండు చోట్ల ప్రయత్నాలు
- ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- గతంలో అమాయక ప్రజలను మోసం చేసిన పలువురు
- డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేసిన బీర్భాబా, లక్కీడ్రా నిర్వాహకులు
- ప్రజలు గుడ్డిగా నమ్మిమోసపోవద్దంటున్న పోలీసులు

కామారెడ్డి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో లక్కీడ్రాలు, చీటీలు, రియల్ ఎస్టేట్‌లో స్కీంల పేరిట కొందరు అక్రమార్కులు స్కాంలకు పాల్పడుతున్నారు. గతంలో అమాయక, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అత్యాశ చూపి తక్కువ డబ్బులకే ప్లాట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు, బంగారం ఇస్తామని తక్కువ డబ్బు కట్టిన దానికి రెట్టింపు డబ్బులు ఇస్తామంటూ వల వేసి వేలాది మంది ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి కోట్లాది రూపాయలతో ఉడాయించిన సంఘటనలు జిల్లాలో ఉన్నాయి. ముఖ్యంగా కామారెడ్డి పట్టణంతో పాటు ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ తదితర పట్టణ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా స్కీంలను నిర్వహిస్తూ మోసాలకు పాల్పడ్డారు. 30 వేలు కడితే నెలనెలకు మొత్తం రూ.1లక్ష వరకు డబ్బులు అందిస్తామని బీర్భాబా కంపెనీ పేరుతో డబ్బులు వసూలు చేసి కొందరికి డబ్బులు ఇచ్చి నమ్మకం కలిగిన తర్వాత పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసి ఉడాయించిన సంఘటనలు ఉన్నాయి. డబ్బు ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన ఎందరో ఇప్పటికీ వడ్డీలు కడుతూ నానా అవస్థలు పడుతున్నారు. ఇదే తరహాలో ఇటీవల రాజంపేట మండలంలో ఓ వ్యక్తి తన భూమి అమ్మకానికి అంటూ లక్కీడ్రా పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించడంతో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

లక్కీడ్రాతో ల్యాండ్ సేల్

రాజంపేట మండలంలోని లక్కీడ్రా పేరుతో ల్యాండ్ సేల్ చేద్దామని ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. మండలానికి చెందిన ఓ వ్యక్తి తన వ్యవసాయ భూమి 2.10 ఎకరాలను లక్కీడ్రా సేల్ పేరుతో 500ల టోకెన్లు జమ చేసి ఒక్కో టోకెన్ రూ.10వేల చొప్పున వసూళ్లు చేయడానికి పాంప్లేట్లు, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేశాడు. నలుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.40వేలు వసూళ్లు చేసి మరికొందరి వద్ద డబ్బులు వసూలు చేసేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు అడ్డుకట్ట వేశారు. ఇదేదో బాగుందని ఇదే మండలంలో మరో గ్రామానికి చెందిన వ్యక్తి సిద్ధమవుతుండగా పోలీసులు అరెస్టులు చేస్తున్నారని తెలియడంతో ప్రచారానికి సిద్ధం చేసిన ఫ్లెక్సీలను కనిపించకుండా చేశాడని మండల ప్రజలు (మిగతా 8లో..)

ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ చీరల పంపిణీని పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా శ్రీకారం చుట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, మండలాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. డిసెంబర్ 09 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, జిల్లాలో ఎంతమంది మహిళలకు చీరల పంపిణీ చేశారన్న వివరాలు సమగ్రంగా డేటా సేకరణ చేపట్టాలని తెలిపారు. పండుగ వాతావరణం లో ఘనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,18 ఏళ్లు పైబడిన మహిళలు చీరలకు అర్హులని, పౌర సరఫరాల డేటా ప్రకారం 3,11,922 మంది మహిళలు చీరలు పొందడానికి అర్హులని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్,డీఆర్‌డీఓ సురేందర్, ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. బుధవారం మద్నూర్, ఎల్లారెడ్డి,భిక్కనూర్ ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు మద్నూర్‌లో 626 ఇళ్లు మంజూరు కాగా 225 నిర్మాణ దశలో ఉన్నాయని, భిక్కనూరు మండలంలో 669లో 656 అప్రూవల్ 495 మార్కవుట్ వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైతుల వద్ద నుండి ఒక గింజకూడా నష్టపోకుండా మొత్తం ధాన్యాన్ని కొనుగోలుచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ధర్మారెడ్డి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి కలెక్టర్‌ను సన్మానించారు.



మాట్లాడుతున్న ఈవో ప్రభురాంచంద్రం

మూడో సారి ఆలయ దుకాణాల వేలం రద్దు

మాచారెడ్డి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి సుమన్ సమక్షంలో బధవారం ఆలయ దుకాణాలకు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంలో గత వేలం పాట కన్న ఎక్కువ పాట పాడనందున ఈ వేలాన్ని రద్దు చేశారు. తదుపరి వేలం తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని ఈవో ప్రభు రాంచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్‌రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మీరాజం, దేవయ్య, సిబ్బంది, అర్చకులు, వ్యాపారస్థులు, పాల్గొన్నారు.

రైతులకు డబ్బులు అందించాలి

- సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని బుడ్మి సహకార సంఘం కార్యాలయాన్ని బుధవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు, ధాన్యం యొక్క ట్యాబ్ నమోదు పరిశీలించి ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఖాజా, సొసైటీ కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

శభాష్ కామారెడ్డి పోలీస్

- సెల్‌ఫోన్ల రికవరీకి కామారెడ్డి పోలీసు యంత్రాంగం ప్రత్యేక చొరవ
- ఇప్పటి వరకు రూ.6.67కోట్ల విలువ చేసే 4,169 ఫోన్ల రికవరీ



రికవరీ చేసిన ఫోన్ల వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

భిక్కనూరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): నిద్ర లేచింది మొదలు పడుకునే వరకు ప్రస్తుత రోజుల్లో సెల్‌ఫోన్ లేకుండా కొన్ని క్షణాలు కూడా ఉండలేకపోతాం. సెల్‌ఫోన్ అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో అంత ముఖ్యంగా మారింది. ప్రస్తుత రోజుల్లో విద్య, వ్యాపారం, ఆరోగ్యం, బ్యాంకింగ్, రాజకీయం ఇలా ప్రతీ దానికి సెల్‌ఫోనే మూలాధారమైంది. కరోనా అనంతరం ఈ స్మార్ట్‌ఫోన్ల వినియోగం మరింత పెరిగింది. చాలా మంది వ్యక్తిగత, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ విషయాలను సెల్‌ఫోన్లలో నే సాఫ్ట్‌కాపీల రూంలో భద్ర పరుచుకుంటున్నారు. అంతటి కీలకమైన సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, చోరీకి గురైనా చాలా ఇబ్బందులు ఎదుర్కో వడంతో పాటుగా పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్‌ఫోన్ దొరుకుతుందా లేదా అనే భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఉంటుంది. గతంలో సెల్‌ఫోన్ పోతే పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే దొరుకుతుందన్న నమ్మకం ఉండేది కాదు. కొందరైతే దానిపై ఆశలు వదులుకుని ఫిర్యాదు

(మిగతా 8లో..)

క్రైం సమాచారం

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ధర్పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందినట్లు ధర్పల్లి ఎస్‌హెచ్‌వో ఎం.కళ్యాణి బుధవారం తెలిపారు. మండలంలోని కొటాల్‌పల్లి గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో గొరారం గ్రామానికి చెందిన బోదాసు రాజేష్ (17) యువకుడు దుర్మరణం పాలయ్యాడు. రాజేష్ తన తండ్రి దుబాయ్ నుంచి పంపించిన వస్తువులను తీసుకురావడానికి తన మిత్రుడైన ఆకాష్‌తో కలిసి బైక్‌పై రామారెడ్డికి బయలుదేరాడు. బైకు కొటాల్‌పల్లి గ్రామ శివారులోని మూల మలుపు వద్ద అదుపుతప్పి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మండలంలోని సీతాయిపేట గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో గ్రామానికి చెందిన మూడెడ్ల సాయమ్మ(74) అనే వృద్ధురాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. కాలకృత్యాల కోసం సాయమ్మ బయటకు రాగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై కళ్యాణి పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్రానికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

▶▶ రూ.20 లక్షల నుంచి 25 లక్షల వరకు సామగ్రి దగ్ధం


గోదాంలో పొగలు కమ్ముకున్న దృశ్యం


ఖాళీ బూడిదైన సామగ్రి

సాలూర,నవంబరు19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ గంగాలక్ష్మి ఫర్టిలైజర్ గోదాంలో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో ఉన్నటువంటి సామగ్రి పూర్తిగా ఖాళీ బూడిదైంది. రూ.20 లక్షల నుంచి 25లక్షల వరకు సామగ్రి కాలిపోయినట్లు యజమాని లక్ష్మణ్ వెల్లడించారు. అగ్ని ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ దుర్ఘటనకు కారణం తెలియరాకపోవడంతో యాజమాని లక్ష్మణ్ కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య

నసురుల్లాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నెమలి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రాఘవేంద్ర కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిటే వీరయ్య(65) ఆస్తమాతో బాధపడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం బాన్సువాడ ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఇంటి నుంచి బయలుదేరారు. బుధవారం గ్రామ శివారులో ఉరేసుకొని కనిపించారు. మృతుడి భార్య చిటే అనూషవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రంగచారి నగర్‌కు చెందిన వనం రామ్‌చరణ్ (19) ప్రైవేట్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గడ్డిమందు తాగి పడిపోయాడన్నారు. చుట్టుపక్కల వారు అంబులెన్సులో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారని ఎస్‌హెచ్‌వో తెలిపారు. మృతుడి అన్న వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

రెంజల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. బుధవారం కోర్టులో హాజరుపర్చగా కోస్లీకి సోముల అబ్బయ్య, నీలా గ్రామానికి చిన్న గంగాధర్, ధర్మాబాద్‌కు చెందిన నాగారావ్ దత్తకు మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి రూ.10వేల చొప్పున జరిమానా విధించారన్నారు.

ఆర్మూర్ టౌన్: డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి సెకండ్ క్లాస్ స్పెషల్ కోర్ట్ మెజిస్ట్రేట్ గంగాధర్ బుధవారం జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలో తనిఖీలు నిర్వహించగా.. మద్యం తాగి పట్టుబడిన మామిడిపల్లికి చెందిన మల్లేష్, అంకాపూర్‌కు చెందిన గంగాధర్, ఆర్మూర్‌కు చెందిన అనురుప్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించారన్నారు.

వేల్పూర్: మద్యం మత్తులో నూసెన్స్ చేస్తున్న, మద్యం తాగి వాహనాలు నడిపిన వేల్పూర్‌కు చెందిన నలుగురికి ఆర్మూర్ ద్వితీయశ్రేణి న్యాయమూర్తి గట్టు గంగాధర్ జైలుశిక్ష విధించినట్లు ఎస్సై సంజీవ్‌కుమార్ తెలిపారు. వేల్పూర్‌కు చెందిన రాజేశ్వర్, బాలకిషన్ మద్యంమత్తులో న్యూసెన్స్ చేసినందుకు సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఆర్మూర్ కోర్టులో ప్రవేశపెట్టగా 2 రోజుల జైలుశిక్ష విధించారన్నారు. ఇదే గ్రామానికి చెందిన నడిపి రాజభూషన్, నర్సయ్య మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా.. న్యాయమూర్తి 5 రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై వివరించారు.

డయల్ 100 సేవల దుర్వినియోగం

జక్రాన్‌పల్లి , నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో డయల్ 100 సేవలను దుర్వినియోగం చేసిన మనోహరబాద్ గ్రామానికి చెందిన రాగుల సుభాష్ గౌడ్ బుధవారం ఏడు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై జి.మహేష్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా.. ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ గంగాధర్ ఏడు రోజుల జైలు శిక్ష విధించారన్నారు.

దొంగతనం కేసులో జైలు

కామారెడ్డిటౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బీర్కూల సుధీర్ ఇంట్లో గతేడాది దొంగతనానికి పాల్పడిన బైరవగారి హరీష్ కుమార్ అనే నిందితుడికి న్యాయమూర్తి దీక్ష 9నెలల జైలుశిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. సుధీర్ కుటుంబీకులతో కలిసి స్వగ్రామమైన నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద వెళ్లారు. మరుసటి రోజు తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగలగొట్టి, బీరువాలోని 3తులాల బంగారం, 15తులాల వెండి చోరీకి గురైందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి ఆధారాలతో నిందితుడిని గుర్తించామని ఎస్పీ పేర్కొన్నారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి జైలు శిక్ష విధించారన్నారు.

యువకుడి అదృశ్యం

నిజామాబాద్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు అదృశ్యమయ్యాడని రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని గంగాస్థాన్-2లో నివాసం ఉండే రాజేష్ తప్పిపోయినట్లు యువకుడి అన్న సంతోష్ రూరల్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కుటుంబ సమస్యలతో ఈనెల 18న మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు. బంధువులు, మిత్రులను విచారించినా రాజేష్ సమాచారం తెలియరాలేదని వివరించారు.

పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

సాలూర,నవంబరు19(ఆంధ్రజ్యోతి): పన్నుల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కార్యాలయంలో గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వందశాతం పన్ను వసూళ్లను చేయాలన్నారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు నీటిని అందించి కాపాడాలన్నారు. ఇది వరకు చేసిన ఓటర్ లిస్టును మరోసారి పరిశీలించి తప్పిదాలు లేకుండా సరిచేసుకునేలా చూడాలన్నారు.

వంతెనలు లో కష్టాలు హై లెవల్

▶▶ శిథిలావస్థలో బ్రిడ్జిలు ▶▶ రాకపోకలకు అవస్థలు ▶▶ వానాకాలంలో మరిన్ని కష్టాలు ▶▶ కొత్తవి నిర్మించాలని ప్రజల వేడుకోలు

ఆర్మూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ ప్రాంతంలోని పలు మండలాల్లో లోలెవల్ వంతెనలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దశాబ్దాల క్రితం వాగులు, మత్తడిలపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరాయి. రోడ్డు ఎత్తు పెరిగి వంతెనలు కుచించుకు పోయాయి. వర్షాకాలంలో భారి వర్షాలు కురిసిన సందర్భాలలో వివిధ గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. వీటి విషయమై పలుమారు నాయకులకు, ప్రభుత్వానికి విన్నవించినా ఇంత వరకు నూతన వంతెనల నిర్మాణాలు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనల నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్త వాటికి మోక్షం వచ్చేనా..

ఆలూర్ మండలంలో మిర్ధాపల్లి, దేగాం, ఆర్మూర్ మండలం మంథని, దేగాం, గుత్ప, ఆలూర్ ప్రాంతాల్లో ఇలాంటి వంతెనలున్న చోట నూతన బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరతున్నారు. కానీ ఇప్పటికీ వాటికి మోక్షం లభించలేదు. గతంలో వంతెనాల నిర్మాణాలకు అధికారులు సర్వే చేసి, అంచనాలు రూపొందించారు. మంథని, పిప్రి, ఆర్మూర్, సుభాష్‌నగర్ గ్రామాల మధ్య వంతెనాలు నిర్మించి, మిగతా వాటి అంచనా వ్యయం ఎక్కువ అవుతుందనే కారణంతో లో లెవల్ బ్రిడ్జిల స్థానంలో కొత్త నిర్మాణాలు చేపట్టలేదు.


గుత్ప, ఆలూర్ మధ్య లోలెవల్ వంతెనపై నుంచి పారుతున్న వరద(ఫైల్)

ప్రతిపాదనలు పంపించాం..

మంథని, దేగాం, మిర్ధాపల్లి, దేగాం గ్రామాల మధ్య లోలెవల్ వంతెన స్థానంలో నూతన బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతి, నిధులు రాగానే పనులు చేపడతాం.

-నామ్‌దేవ్, డీఈ, ఆర్అండ్‌బీ

ఎక్కడెక్కడంటే..

ఆర్మూర్ మండలంలోని మంథని, దేగాం గ్రామాల మధ్య లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి. వానాకాలంలో రోడ్లపై వరద ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.

మిర్ధాపల్లి- దేగాం మధ్య..

ఆలూర్ మండలంలోని మిర్ధాపల్లి-దేగాం మధ్య 40 ఏళ్ల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు పడిపోయి ప్రమాదకరంగా మారింది. వానాకాలంలో ఇక్కడ వరద ప్రవహిస్తే మచ్చర్ల, దేగాం, వన్నెల్, సిద్దాపూర్ ప్రజలు ఆలూర్ మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తోంది.

ఆలూర్- గుత్ప మధ్య..

ఆలూర్, గుత్ప మధ్యలో లెవల్ వంతెన మీదుగా ఆలూర్, దేగాం, మచ్చర్ల, గుగ్గుపల్లి గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. నిత్యం వందలాది వాహనాలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. లో లెవల్ వంతెన వద్ద మూలమలుపుతో పాటు, రక్షణ గోడలు లేక ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతోంది.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

ఇళ్లు నిర్మించుకోవాలి

ముప్కాల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో దాసరి రమణ పేర్కొన్నారు. బాల్కొండ మండలకేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు విడతల వారీగా మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో గంగమోహన్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


ధర్మపురి సంజయ్‌ని సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

మున్నూరుకాపులను ఏకం చేయాలి

నవీపేట,నవంబరు19(ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ధర్మపురి సంజయ్‌ని బుధవారం మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన పలువురు మున్నూరు కాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనను కలిశారు. మున్నూరు కాపు సామాజిక వర్గ ఐక్యతకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బినోలసొసైటీ మాజీ చైర్మన్ హన్మాండ్లు, గణేష్, సంజీవ్, రాజేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో మేలు


లింగాకర్షక బుట్టలను అందజేస్తున్న రుద్రూర్ పరిశోధన స్థానం అధికారులు

రుద్రూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): లింగాకర్షక బుట్టలతో రైతులకు మేలు జరుగుతుందని రుద్రూర్ ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ కే.పవన్ చంద్రరెడ్డి పేర్కొన్నారు. పరిశోధన స్థానం దత్తత గ్రామమైన సాలూర మండలం హంస్రలో బుధవారం శనగ సాగు చేస్తున్న రైతు పొలాలలో లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. లింగాకర్షక బుట్టలను ఉపయోగించి శనగలో పచ్చ పురుగు ఉనికిని గుర్తించే కీటకాల నియంత్రణ కోసం కేవలం రసాయనాలపై ఆధారపడకుండా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ కే.పవన్ చంద్రరెడ్డి సూచించారు. ఎకరాకు 5-6 బుట్టలను పొలానికి ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవాలని సూచించారు. రోజుకి 5-6 కన్నా ఎక్కువ శనగ పచ్చ పురుగులు మూడు రోజుల కన్నా ఎక్కువ గమనించనప్పుడు రసాయనాలను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో దత్తత గ్రామం ఇన్‌చార్జి రమ్య రాథోడ్, శాస్త్రవేత్తలు డాక్టర్ పరమేశ్వరి, ఎం.సాయిచరణ్, సొసైటీ చైర్మన్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై ఐక్యంగా పోరాడాలి

▶▶ వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్

నవీపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై నిర్వహించిన ప్రజా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ పాలన గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాలపై తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ ఇప్పటి వరకు దేశంలో 7కోట్ల జాబ్ కార్డులు తొలగించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోనూ 20లక్షల జాబ్‌కార్డులను తీసేశారన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు పెద్ది వెంకట్రాములు, వెంకటేష్, సుజాత, రమేష్ బాబు, శ్రీనివాస్, దేవేందర్ సింగ్, నర్సింలు, గంగాధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

పనుల్లో నాణ్యత పాటించాలి

బోధన్,నవంబరు19(ఆంధ్రజ్యోతి): పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం పట్టణంలోని 32వ వార్డులో బస్తీ దవాఖానాలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్ విభాగంలో కొనసాగుతున్న పనులను తనిఖీ చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మునిసిపల్ డీఈ యోగేష్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావు

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని సైబర్ క్రైంల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావు సూచించారు. బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో 'సైబర్ సురక్షత జాతీయ భద్రత' అనే అంశంపై సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ మోసానికి గురైనా.. నేరస్థులు ఇబ్బంది పెట్టినా 1930 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని, ఉద్యోగ విరమణ పొందిన వారినే కేంద్రంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దోపిడీ నుంచి చైతన్య పర్చడానికి సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. బ్యాంక్ ఖాతాకు సంబంధించిన విషయాలను గోప్యంగా ఉంచుకోవాలని, అపరిచితులకు వివరాలు ఇవ్వవద్దని ఏసీపీ సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగకిషన్, రాజేశ్వర్ రెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, ఏటీవో శివాజీ, జ్ఞానేశ్వర్, బోజాగౌడ్, మోహన్‌రావు, మాధవి, రాజన్న, పుష్పకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

▶▶ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సత్యానంద్


సమావేశంలో మాట్లాడుతున్న సత్యానంద్

మోర్తాడ్ ,నవంబరు 19(ఆంధ్రజ్యోతి): సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్‌లో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానంద్ మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్‌సీ, డీఏలను బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతేడాది కులగణన చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు సర్వే రెమ్యూనరేషన్ ఇంకా ఇవ్వలేదని, వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. గురుకుల, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు మల్లేష్, శకుంతల, మోర్తాడ్ మండల అధ్యక్షుడు గంగాధర్, బాలరాజు, పద్మ పాల్గొన్నారు.

బాచన్‌పల్లి విద్యార్థులకు బాలరత్న అవార్డులు


అవార్డులను అందుకుంటున్న బాచన్‌పల్లి విద్యార్థి

భీమ్‌గల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాచన్‌పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులను బాలరత్న అవార్డులు వరించాయి. కమలాకర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన బాలలకు బాలరత్న అవార్డులు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా భీమ్‌గల్ మండలం బాచన్‌పల్లి పాఠశాలలో ఎనిమిది తరగతి చదువుతున్న రావుట్ల లిఖిత్, శృతిక, రశ్మితలకు సాహిత్య రంగంలో వారి నైపుణ్యాలకు గుర్తించి బాలరత్న అవార్డులను హైదరాబాద్‌లోని కోటి సుల్తాన్ బజార్లోని శ్రీకృష్ణదేవరాయ భాష నిలయంలో చిన్నారులకు బాలరత్న అవార్డులు నిర్వాహకులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు బాల గంగాధర్ తెలిపారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

జాతీయ బార్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్‌రెడ్డి



విష్ణువర్ధన్‌ను సన్మానిస్తున్న బార్ కౌన్సిల్ సభ్యులు

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జాతీయ బార్ కౌన్సిల్ మెంబర్, అసిస్టెంట్ సొలిసిటర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌ను సందర్శించి కౌన్సిల్ సభ్యులతో సమావేశమయ్యారు. కౌన్సిల్ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డిని కౌన్సిల్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అనిల్, సీనియర్ న్యాయవాదులు లోక భూపతిరెడ్డి, కృష్ణపండిత్, మోహన్, నరేందర్, నర్సయ్య, గంగాధర్, చిన్నారెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

బోధన్, నవంబరు19(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మీసాల నగేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు వీరేష్, విశాల్, నవదీప్, మహేష్, సాయి, కృష్ణ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

బోధన్,నవంబరు19(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ ప్రజలు, దుకాణ యజమానులు మునిసిపాలిటీకి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కోరారు. బుధవారం పన్నుల వసూళ్లకై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆయన వెంట మేనేజర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి కొరత తీర్చాలి

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ పరిధిలోని 29వ వార్డులో నీటి కొరతను తీర్చాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. 29వ వార్డులోని కమలానెహ్రూ కాలనీ మంథని బ్లాక్ గల్లీలో నీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. అలాగే నడిరోడ్డులో బోరుబావి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మునిసిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు బి. కిషన్, యు. రాజన్న, జి. అర్వింద్, ఎండి నజీర్, టి. గంగాధర్, లింబాద్రి, పోషన్న, పద్మ, నందిని, సుల్తానా, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జెండాగల్లి వెంకటేశ్వర కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ గ్రీన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాను రామగిరి రోగులకు వైద్య పరీక్షలు చేపట్టారు. షుగర్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారికి తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గ్రీన్ అధ్యక్షుడు రాజు, కార్యదర్శి లీడర్ శ్రీనివాస్, కోశాధికారి గోపికృష్ణ, లయన్స్ ప్రతినిధులు గణేష్, ప్రకాష్, అల్జాపూర్ రాజేష్, బారడ్ బాలాజీ, దాచిపల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

23న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

బోధన్,నవంబరు19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 16వ వార్డులో పెద్ద పోచమ్మ ఆలయం నిర్మాణ పనులు పూర్తయ్యాయని పట్టణ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ పట్వారీ అన్నారు. బుధవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 23న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 21వ తేదీన దేవత విగ్రహాల ఊరేగింపు, గోపూజ, 22న హోమం, 23వ తేదీన యంత్ర శిఖర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనకు భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, శ్రీనివాస్, సంగ్రం, పోశెట్టి, మారుతీ మందిరం చైర్మన్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ

వేల్పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అక్లూర్‌లో రెండో విడత కింద మంజూరైన బర్ల రాజు ఇంటి నిర్మాణ పనుల ప్రారంభానికి బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో ఇంటిని నిర్మించుకోవాలని ప్రభుత్వం దశల వారీగా నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశం జరపాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, సురేందర్, పద్మరావ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతంగల్ పంచాయతీ కార్యదర్శిగా యాదవ్

కోటగిరి,నవంబరు19(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బుధవారం యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. కోటగిరి మండలం అడ్కాస్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్న యాదవ్ పోతంగల్‌కు బదిలీపై వచ్చారు. పోతంగల్ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన చంద్రకాంత్ ఇటీవల పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ఆయనను మోపాల్ మండలం గుడితండాకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన యాదవ్‌ను స్థానికులు సన్మానించారు.

● **అడ్కాస్‌పల్లి కార్యదర్శిగా వెంకట గిరి..**

కోటగిరి మండలంలోని అడ్కాస్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా వెంకట గిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కోటగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట గిరిని అడ్కాస్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా నియమించారు. ఇక్కడ పని చేసిన పంచాయతీ కార్యదర్శి పోతంగల్ మండలానికి బదిలీ అయ్యారు. ఆయనకు అడ్కాస్‌పల్లి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.


మంజూరు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

మంజూరుపత్రాల పంపిణీ

వేల్పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో రెండో విడతలో 108 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వినోద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేశ్వర్, లహరి, లావణ్య, రాజేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పడిగెల్‌లో..

పడిగెల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం గ్రామ కార్యదర్శి సజన్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో రెండో విడతలో 20 ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలను లబ్ధిదారులకు అందజేస్తారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తలారి జాన్, ముకుంద, రాజముత్యం, బొంబాయి గంగాధర్, నాయకులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాయా 'కాంటా'

▸▸ రైస్‌మిల్లుల్లో ధాన్యం తూకంలో తేడాలు ▸▸ క్వింటాళ్ల మేర తక్కువ చూపుతున్న వైనం

జుక్కల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ధాన్యం తూకంలో తేడాలు రావడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల వ్యవధిలోనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బరువు ఒకలా, రైస్‌మిల్లుల్లో ఒకలా రావడంపై ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సందర్భంలోనూ సమస్యలు తప్పవా అని ప్రశ్నిస్తున్నారు.

జుక్కల్ మండలంలో ఇలా..

జుక్కల్ మండలం ఖండేబల్లూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్ర పరిధిలోని రైతులకు ఇదే సమస్య ఎదురైంది. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలక్ట్రికల్ యంత్రం ద్వారా తూకం వేసి ధాన్యం బస్తాలను లారీలో తరలించారు. అనంతరం ఐకేపీ కేటాయించిన జుక్కల్ చౌరస్తాలో ఉన్న ఓ రైస్‌మిల్ లోపల ధాన్యం లారీ ట్రక్‌షీట్ నంబర్ 83707 ధాన్యం లారీని ప్లేట్‌కాంటాపై తూకం వేయగా ఆరు క్వింటాళ్ల తేడా వచ్చింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ప్లేట్ కాంటాలపై అనుమానాలున్నాయని ఆరోపిస్తున్నారు.

6 క్వింటాళ్ల తేడా..

ఖండేబల్లూర్ గ్రామంలో ఉన్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో నిర్వాకులు రైతుల తెచ్చిన ధాన్యం తూకం వేసి 39,466 క్వింటాళ్లుగా నిర్ధారించి లారీలో రైస్‌మిల్‌కు తరలించారు. తీరా అక్కడికి వెళ్లిన తర్వాత రైస్‌మిల్ లోపల ప్లేట్ కాంటాపై తూకం వేయగా లారీ బరువు పోను మిగతా ధాన్యంలో ఆరు క్వింటాళ్లు తక్కువగా వచ్చింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో 41.500 కిలోలకు ఒక బస్తా చొప్పున 951 బస్తాలను లారీలో రైస్‌మిల్‌కు తరలించారు. కానీ మిల్లులో వచ్చిన తూకంలో తేడాతో 6 క్వింటాళ్లు నష్టపోవాల్సి వచ్చిందని రైతులు లబోదిబోమన్నారు. రైస్‌మిల్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికా రులు స్పందించి రైస్‌మిల్ ప్లేట్‌కాటాలపై విచారణ చేసి న్యాయంచేయాలని కోరుతున్నారు.

కాంటాలపై అనుమానాలు ఉన్నాయి



మా గ్రామంలో ఐకేపీ నిర్వాహకులు ధాన్యం బస్తాలు తూకం వేసి లారీలో రైస్‌మిల్‌కు తరలించచారు. అక్కడ ప్లేట్‌కాంటా పెట్టి చూస్తే ధాన్యం 6 క్వింటాళ్లు తక్కువగా వచ్చింది. కష్టపడి అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే రైస్‌మిల్ నిర్వాహకులు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.

- రాజు, రైతు, కండేవల్లూరు

వెయిట్ లాస్ పేరుతో దోపిడీ



కండెవల్లూరులో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తీసుకెళ్లాను. నిర్వాహకులు నేను తెచ్చిన వడ్లకు కాంట యంత్రం ద్వారా తూకం వేశారు. రైస్‌మిల్‌కు తరలించి ప్లేట్‌కాంటాపై తూకం వేయగా 6 క్వింటాళ్లు తక్కువగా చూపించింది. రైస్‌మిల్ నిర్వహకులు వెయిట్ లాస్ పేరుతో దోచుకుంటున్నారు.

- ఆకాష్, రైతు, కండేవల్లూరు



విద్యార్థులను అభినందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు

అథ్లెటిక్స్ పోటీల్లో పేట్‌సంగెం బాలికల ప్రతిభ

గాంధారి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17వ తేదీన నిర్వహించిన కామారెడ్డి జిల్లాస్థాయి అస్మితా ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో గాంధారి మండలంలోని పేట్‌సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అండర్-16 విభాగంలో షాట్‌పుట్ క్రీడలో ఉషా మొదటి స్థానం, అండర్-14 విభాగంలో ట్రాయాత్లాన్ క్రీడలో తేజస్వినీ, అవంతిక తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నతంగా రాణించాలని, ఉత్తమస్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. బాలికలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు.



లింగంపేట మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్ఎల్‌సీ

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

లింగంపేట, నవంబర్ 19 (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను బుధవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ స్థాయి సమన్వయ అధికారి (ఆర్ఎల్‌సీ) అబ్దుల్ బషీర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన క్వాలిటీ, ఇతర వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో వసతులు, రికార్డులు పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. వచ్చే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించి సత్తాచాటాలన్నారు. పరీక్షల సమయంలో ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రాములును అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

21న ముదిరాజ్ మహాసభ వార్షిక వేడుకలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

బాన్సువాడటౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం బాన్సువాడ మండలాధ్యక్షుడు గదుమల లింగమేశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం సంఘ సభ్యులతో కలిసి ఆయన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ముదిరాజ్‌లకు ఇచ్చిన అభయహస్తం హామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రఘురాం, కనుకుట్ల రాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంట తిరస్కరణపై రైతుల ఆవేదన



మద్నూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మద్నూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన సోయా కొనుగోలు కేంద్రంలో విక్రయించిన సోయాను సీడబ్ల్యూసీ గోదాం నుంచి తిరస్కరించి తిరిగి పంపడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించిన తర్వాత తిరిగి పంపడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మద్నూర్ తహసీల్దార్ ముజీబ్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. మద్నూర్ సోయా కొనుగోలు కేంద్రంలో ఇటీవల రైతులు విక్రయించిన 611 బస్తాల పంటను బోధన్ సీడబ్ల్యూసీ గోదాంకు పంపించారు. వాటిలోంచి 11 మంది రైతులకు సంబంధించి 200 బస్తాల పంట నాణ్యత లోపం ఉం దని తిరిగి పంపించారన్నారు. తిరస్కరణకు గురై తిరిగి పంపించిన ఎంటకు సంబంధించిన ట్రాన్స్‌పోర్టు ఖర్చులు తామే భరించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా మద్నూర్ కొనుగోలు కేంద్రంలోనే నాణ్యమైన సోయా కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

మాదకద్రవ్యాలకు బానిస కావద్దు



కళాశాలలో మాట్లాడుతున్న ఏఎంవీఐ స్నిగ్ధ

పిట్లం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోరాదని ఏఎంవీఐ స్నిగ్ధ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలపై యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఏఎంవీఐ మాట్లాడుతూ.. యువతకు ఇంటర్ దశ జీవితానికి పునాది లాంటిదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించి స్థిరపడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేష్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట పీహెచ్‌సీలో తనిఖీలు



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డా.హిమబిందు

నాగిరెడ్డిపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.హిమబిందు తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. చలితీవ్రత అత్యధికంగా ఉండటం వల్ల ప్రజలందరికీ గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డా.సృజన్ కుమార్, సీహెచ్‌వో ఠాగూర్, హెచ్ఈవో గోవింద్ రెడ్డి, సూపర్‌వైజర్ సునంద, సుభాషిణి, అనిల్ డేవిడ్, ఫార్మసిస్ట్ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డీఏవో

లైసెన్స్‌లు ఉంటేనే విక్రయించాలి

సదాశివనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎరువులు, విత్తనాలను లైసెన్స్‌లు కలిగిన డీలర్లు మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎరువులు, విత్తనాల డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ఎరువుల కోసం అందజేసిన ఎరువుల పుస్తకం ఉంటేనే విక్రయించాలని సూచించారు. అనవసర మందులు రెతులకు అంటగడితే కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ప్రతి అమ్మకంతో రైతుకు రశీదు తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధికారిణి సుధా మాధురి, ఏవో ప్రజాపతి, ఏఈవోలు, రైతులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కమ్మర్‌పల్లి, నవంబరు 19: (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థులకు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహంచారు. ఈ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి కె.హరీష్(జడ్పీహెచ్‌ఎస్, కమ్మర్‌పల్లి), ద్వితీయ బహుమతి మాధురి (జడ్పీహెచ్ఎస్, ఉప్లూర్), తృతీయ బహుమతి శ్రీజ (జడ్పీహెచ్‌ఎస్ కమ్మర్‌పల్లి)కు దక్కింది. విజేతలతో పాటు పోటీలకు హాజరైన, వ్యాసరచన పోటీల్లో మంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో ఆంధ్రయ్య బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఎమ్మార్పీలు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో ఆంధ్రయ్య

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఇందూరు విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్ల క్రీడాకారులు

ఆర్మూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అండర్- 14 బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగమణి, జిల్లా పేట సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. ఎంపిక పోటీలకు 74 మంది బాలురు, 63 మంది బాలికలు హాజరు కాగా వారిలో నుంచి ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు స్వప్న, చిన్నయ్య, స్వామి, శ్యామ్, నాగేష్, ప్రతిభ, అంజు, క్రీడకారులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి ఖోఖో పోటీలు



విజేతలకు షీల్డ్ అందజేస్తున్న సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి

ఆర్మూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం పిప్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్- 17 బాలబాలికల ఖోఖో పోటీలు బుధవారం ముగిశాయి. బాలుర విభాగంలో డిచ్‌పల్లి జోన్ ప్రథమ బహుమతి సాధించగా, బాల్కొండ జోన్ ద్వితీయ బహుమతి సాధించింది. బాలికల విభాగంలో ఆర్మూర్ అర్బన్ జట్టు ప్రథమ బహుమతి సాధించగా, ఆర్మూర్ రూరల్ జట్టు ద్వితీయ బహుమతి సాధించింది. సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగమణి, ఎంఈవో రాజ్ గంగారాం, క్రీడల కన్వీనర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగారెడ్డి, పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్

భీమ్‌గల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబానగర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం ఎంపీడీవో సంతోష్ కుమార్ పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం, శానిటేషన్, ఇంటి పన్నుల వసూళ్లు, ఉపాధిహామీ పథకం పనులపై పంచాయితీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎంపీవో జావిద్ అలీ, ఏపీవో నర్సయ్య, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సహకారంతో సంవృద్ధి సాధించాలి

- సహకార యూనియాన్ ప్రిన్సిపాల్ వెంకన్న

దోమకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల ద్వారా రైతులు సంఘటితమై సంవృద్ధి సాధించాలని, అందుకు సొసైటీలో సభ్యత్వం కలిగిన ప్రతి రైతు కృషిచేయాలని తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో భారత జాతీయ సహకార యూనియన్ 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. దోమకొండ పీఏసీఎస్ చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన నిర్దేశాల ప్రకారం ఒకరికొకరు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. రైతులు తమ వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ లింకేజీలు, విలువవృద్ధి తదితర అంశాలపై ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో వ్యాపార విస్తరణ, రైతుల ఆదాయ అభివృద్ధి, వ్యాపార అవకాశాల బలోపేతానికి ప్రణాళికలు రూపొందించుకుని కొనసాగాలని సూచించారు. సహకారం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని జవహర్ లాల్ నెహ్రూ సహకారసంఘాల స్థాపనకు నాంది పలికారన్నారు. అందుకే ఆయన జన్మదినం పురస్కరించుకుని ఏటా నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి మాట్లాడుతూ.. విండో పరిధిలో 6 గ్రామాలున్నాయని ఇందులో 2960 మంది సభ్యులు, 1260 మందికి రూ. 7 కోట్ల లోన్లు అందించామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్‌లు శంకర్‌రెడ్డి, రాజిరెడ్డి, రఘురాం, నర్సింలు, రాంచంద్రారెడ్డి, కిష్టారెడ్డి, సీనియర్ ఇన్స్‌పెక్టర్ జి.నగేష్, సీఈవో పన్యాల బాల్‌రెడ్డి, సిబ్బంది నవీన్, ప్రమోద్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సహకార యూనియన్ ప్రిన్సిపాల్ వెంకన్న

భవన నిర్మాణానికి భూమిపూజ

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గాయత్రీ బ్రాహ్మణ అర్చక పురోహితుల నూతన భవన నిర్మాణ భూమిపూజను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త నిర్వహించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ రోడ్డులో నూతనంగా నిర్మించతలపెట్టిన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణులతో తనకు గత 30 సంవత్సరాలుగా ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ఇప్పటి వరకు బ్రాహ్మణుల అభివృద్ధికి వారు ఎలాంటి సహాయ సహకారాలు అందుకోలేదని తన దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. బ్రాహ్మణులు కలిసి కట్టుగా ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు గాయత్రీ బ్రాహ్మణ అర్చక పురోహిత అధ్యక్షుడు బాహి శ్రీనివాస్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఆయాచితం శ్రీహరి, కోశాధికారి శ్రీభాష్యం కృష్ణమాచార్య, జాయింట్ సెక్రెటరీ రవిజోషి, ముఖ్య సలహాదారుడు రొట్టె యుగేందర్, మనోహరశాస్త్రి, సంజూసంగ్వాయ్, కందాళై నర్సింహామూర్తి, శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోళ్ల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ఆలయంలో మాధారణ స్వీకరించిన అయ్యప్ప దీక్షాపరులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ

కమ్మర్‌పల్లి, నవంబరు 19: (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్లూర్ గ్రామం రుషికొండ ఆలయంలో బుధవారం అయ్యప్ప దీక్షలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రానికి చెందిన 15 మంది అయ్యప్పదీక్షలు చేపట్టారు. గురుస్వామి వినోద్ మాలధారణ చేయించారు. అంతకు ముందు గంగ స్నానమాచరించి ఆలయానికి చేరుకున్న యువకులచే స్వామికి ప్రత్యేక పూజలు చేయించి మాలధారణ చేశారు. దీక్షలు చేపట్టినవారిలో కొమ్ముల రవి, గడ్డం నర్సారెడ్డి, ధర్మయ్య తదితరులు ఉన్నారు. గురుస్వామి వినోద్‌తోపాటు భూమన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

ఆర్మూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మునిసిపల్ పరిధిలోని 25వ వార్డులో జరుగుతున్న రోడ్డు పనులను బీజేపీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, ప్రధాన కార్యదర్శి ఖాందేష్ ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, పులియుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడ సత్యసాయి సేవాసమితిలో ఉదయం ఓంకార ధ్వజాన్ని ఆరోహణ చేశారు. సేవాసమితి నుంచి భక్తులు పలు వీధులగుండా నగర సంకీర్తన నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహించి 200 మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 51 మంది స్త్రీలకు చీరలు, 150 మందికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కన్వీనర్ భాస్కర్, మాదాని చంద్రకాంత్, గంగాధర్, సుదర్శన్, దేవేందర్, సతీష్, పుష్ప, మాదాని గీత, మంజుల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాదం అందజేస్తున్న సత్యసాయి ప్రతినిధులు

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి


రామారెడ్డిలో ఇందిరాగాంధీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకున్నారు. ప్రవేశపెట్టిన పథకాలను గురించి ప్రజలకు వివరించారు.

- నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి


దోమకొండలో వేడుకల దృశ్యం


భిక్కనూరులో ఇందిరాగాంధీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం


బాన్సువాడలో ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


పిట్లంలో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నాణ్యమైన భోజనం అందించాలి


విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేస్తున్న ఎంఈవో

మహమ్మద్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మహమ్మద్‌నగర్ ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని గున్కుల్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నబోజనం చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మధుసూదన్ రాజు, ఉపాధ్యాయులు అనిల్, షేక్ గౌస్, సీఆర్పీ వెంకట్‌రాంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్‌కు సన్మానం చేస్తున్న ఎంఈవో, పీఆర్టీయూ ప్రతినిధులు

మహమ్మద్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండల తహసీల్దార్ లతను బుధవారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, పీఆర్టీయూ మండల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పి.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి, సీఆర్పీ వెంకట రామగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యుడు రమణ

భిక్కనూరు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని వైద్యాధికారి రమణ సూచించారు. బుధవారం మండలంలోని జంగంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక సమస్యలు, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, చెడుమార్గాల పట్ల ఆకర్షితులు కాకుండా ఉండాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వచ్చాయని మానసికంగా కుంగిపోవద్దని అన్నారు. మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా తమను గానీ, 14416 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

రామారెడ్డి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం స్కూల్ తాండాకు చెందిన సలావత్ సరోజకు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆ చెక్కును మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు వెంటవెంటనే అందిస్తూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నాయకులు రఘోత్తంరెడ్డి, సల్మాన్, బండి ప్రవీణ్, దయానంద్, శంకర్, ఇర్షాద్, బాబురావు, పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


చేప పిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

పాల్వంచ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే పథకాల ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని పాల్వంచ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం పాల్వంచ మండల కేంద్రంలో చేపపిల్లల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేపల పెంపకం ద్వారా వచ్చే ఆదాయంతో అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి రవి, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్త్రీ శక్తి దివస్


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పాల్వంచ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పాల్వంచ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్త్రీ శక్తి దివస్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఝాన్సీలక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

(5వ పేజీ తరువాయి)

శభాష్ కామారెడ్డి పోలీస్

చేసేవారు కాదు. కానీ ఇప్పుడు అలా కాదు, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చాలు పోగొట్టుకున్న ఫోన్లను అతి తక్కువ సమయంలో పోలీసులు అందజేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి పోలీసుశాఖ వినూత్న సాంకేతికత సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో సెల్‌ఫోన్ దొంగల భరతం పట్టడంతో పాటుగా బాధితులకు దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను తిరిగి బాధితులకు అందించ గలుగుతున్నారు.

సెల్‌ఫోన్ దొంగతనానికి గురైనా, పోగొట్టుకున్న వెంటనే ఇలా చేయాలి

సెల్‌ఫోన్ దొంగిలించబడిన, ఏదైనా ప్రాంతంలో పోయిన వెంటనే స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆ పోయిన, చోరీకి గురైనా ఫోన్‌కు సంబంధించిన ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ కోడ్ (ఐఎంఈఐ) 15 అంకెలతో కూడిన నెంబర్‌తో పాటుగా, అందులో ఉన్న సెల్‌ఫోన్ నెంబర్‌తో ఫిర్యాదు చేయాలి. దీంతో వెంటనే పోలీసు సిబ్బంది ఫిర్యాదుదారుడి ఫోన్ ఐఎంఈఐ నెంబర్, ఫోన్ నెంబర్‌తో పాటుగా పూర్తి వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. అనంతరం పోలీసులు సూచించిన వెంటనే మరల అదే నెంబర్‌పై కొత్త సిమ్ తీసుకోవాలి.

ఈ పోర్టల్ ఏ విధంగా పని చేస్తుంది

పోయిన, చోరీకి గురైనా సెల్‌ఫోన్ వివరాలను పోలీసులు సీఈఐఆర్‌లో నమోదు చేయగానే ఆ సెల్‌ఫోన్‌లోని ఫోన్ నెంబర్ బ్లాక్ అయ్యి ఆటోమెటిక్‌గా ఫోన్ మాత్రమే పని చేస్తోంది. ఈ విషయం తెలియని సెల్‌ఫోన్ దొంగిలించిన వారు, సెల్‌ఫోన్ దొరికిన వారు ఆ సెల్‌ఫోన్‌లో వేరే సిమ్ వేసి వినియోగించడానికి ప్రయత్నాలు చేస్తారు. కానీ అప్పటికే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు ఉండటంతో ఆ ఫోన్ పని చేయకపోవడంతో పాటుగా పోలీసులకు, బాధితుడికి సెల్‌ఫోన్‌లో ఉపయోగిస్తున్న సెల్‌ఫోన్ కొత్త నెంబరు, లోకేషన్ మెసేజ్ వస్తోంది. వెంటనే పోలీసులు వచ్చిన నెంబర్‌కు ఫోన్ చేసి వెంటనే ఆ సెల్‌ఫోన్‌ను పోలీసుస్టేషన్‌లో అందజేయాలని లేనియెడల కేసులు నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పడంతో ఆ సెల్‌ఫోన్‌ను వాడుతున్న వారు తప్పని పరిస్థితుల్లో పోలీసుస్టేషన్‌లో అప్పగించే పరిస్థితి ఉంది.

ఫోన్ల రికవరీకి కామారెడ్డి పోలీసు యంత్రాంగం ప్రత్యేక చొరవ

దొంగలించబడిన, పోయిన సెల్‌ఫోన్లను తిరిగి ఈ పోర్టల్ ద్వారా రికవరీ చేయడంలో కామారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. ఇందుకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఒక ఆర్ఎస్సైతో పాటుగా ఆరుగురు సిబ్బందితో జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరంలో కామారెడ్డి జిల్లావ్యాప్తంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి సబ్ డివిజన్ల పరిధిలో రూ.2.75కోట్ల విలువ చేసే 1722 సెల్‌ఫోన్లను, స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 143 సెల్‌ఫోన్లను జిల్లా పోలీసులు రికవరి చేసి బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.6.67కోట్ల విలువ చేసే 4,169 ఫోన్లను జిల్లా పోలీసు యంత్రాంగం రికవరి చేశారు.

సంతోషం వ్యక్తం చేస్తున్న బాధితులు

గతంలో సెల్‌ఫోన్ పోయినా.. దొంగిలించబడిన దానిపై ఆశలు వదులుకునే వారు. కానీ సీఈఐఆర్ పోర్టల్ పుణ్యమా అని పోయిన సెల్‌ఫోన్లను బాధితులు తిరిగి పొందగల్గుతున్నారు. జిల్లాలో ఈ సంవత్సరంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 4,169 ఫోన్లను జిల్లా పోలీసు యంత్రాంగం రికవరి చేయగా, సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేసిన వారు, ఐఎంఈఐ నెంబర్ గుర్తులేని వారు, పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయని వారి ఫోన్లు ఇంకెన్ని ఉండవచ్చునో అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు తిరిగి సెల్‌ఫోన్లు అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెల్పుతున్న పరిస్థితి ఉంది.

పంచాయతీ పోరుకు సిద్ధం

(5వ పేజీ తరువాయి)

మారింది. 2024 జూలై నాటికి సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక అధికారుల ద్వారానే గ్రామాల్లో పాలన కొనసాగుతోంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయి పాలన వ్యవస్థ కుంటుపడి ంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం, స్థానిక ఎన్నికలు నిర్వహించేది ఎప్పుడో ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం తెలియజేయాల్సి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు రెండో వారంలో ఎన్నికలు నిర్వహించాలని సిద్ధమయింది.

జిల్లాలో పంచాయతీ, పరిషత్ స్థానాల వివరాలు	
సర్పంచ్‌లు	- 532
వార్డులు	- 4656
జడ్పీ	- 01
జడ్పీటీసీ	- 25
ఎంపీపీలు	- 25
ఎంపీటీసీలు	- 233

ఓట్ల వివరాలు	
మొత్తం ఓట్లు	- 6,39,730
పురుషుల ఓట్లు	- 3,07,508
మహిళల ఓట్లు	- 3,32,209
ఇతరులవి	- 13

స్కీంల పేరిట స్కాం

(5వ పేజీ తరువాయి)

చర్చించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్కీడ్రా/మనీ సర్క్యులేషన్ స్కీం పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రైజ్ చీట్స్ అండ్ మనీ సర్కిలేషన్ స్కీం యాక్ట్ 1978 ప్రకారం నేరమని పోలీసులు పేర్కొంటున్నారు. డబ్బులు వసూలు చేశాక రాత్రికి రాత్రి ఉడాయించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు గుడ్డిగా నమ్మవద్దని సూచిస్తున్నారు.

రాత్రికి రాత్రి ఉడాయించిన పలువురు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో బీర్బాబా ఫుడ్స్, రియల్ ఎస్టేట్ సంస్థ పేరిట స్కీంను నిర్వహించారు. 30 వేలు పెట్టుబడి పెడితే నెలనెలకు రూ.10 వేల చొప్పున 10 నెలల పాటు ఇస్తామని ప్రజలను నమ్మబలికించారు. కామారెడ్డి పట్టణంతో పాటు చుట్టు పక్కల మండలాల్లోని ఆ సంస్థ తరఫున ఏజెంట్లను నియమించుకొని అమాయక ప్రజలను బుట్టలో వేసుకొని సభ్యులుగా చేర్చుకొని స్కీంలో ఉన్న ఆఫర్‌ల ప్రకారం పెట్టుబడిని పెట్టించారు. ఇలా ఎవరికి తోచినట్టు వారు రూ.30వేల నుంచి సుమారు రూ.5లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఇలా సుమారు వేల మందితో కోట్లాది రూపాయలను బాధితుల నుంచి పెట్టుబడులు పెట్టించుకొని ఓ మూడు నాలుగు నెలల పాటు బాధితులకు నిర్వాహకులు డబ్బులు చెల్లిస్తూ నమ్మబలికారు. ఇలా బీర్బాబా నిర్వాహకులు స్కీం సంస్థను కొనసాగిస్తూ వచ్చారు. ఇలా కామారెడ్డి పట్టణం చుట్టు పక్కల మండలాల్లోనే కాకుండా చివరకు హైదరాబాద్ వరకు సంస్థను విస్తరించి పోలీసులు దృష్టి సారించడంతో రాత్రికి రాత్రి ఉడాయించారు. ఇదేతరహాలో లక్కీడ్రా పేరుతో ప్రతీ నెల ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు, బంగారం, ప్లాట్ల పేరిట స్కీంలు నిర్వహించి లక్షాలాది రూపాయలు వసూలు చేసి ఉడాయించడంతో పెద్ద ఎత్తున గ్రామీణ ప్రజలు కామారెడ్డి పట్టణంలో నెలల తరబడి నిర్వాహకుల కోసం కాపుకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు చేసేదేమి లేక చేసిన పెట్టుబడి కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

మోసపూరిత ప్రకటనలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

● సంపత్, భిక్కనూరు సీఐ

అనుమతి లేకుండా లక్కీడ్రా, మనీ సర్క్యులేషన్ పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం చట్టరీత్యా నేరం. మోసపూరిత ప్రకటనలు నమ్మి ప్రజలు మోసపోవద్దు. ఎలాంటి అనుమతులు లేకుండా స్కీమ్‌ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని తరలిస్తున్నాం

● విండో చైర్మన్ నాగరాజ్ రెడ్డి


వరిధాన్యం తేమశాతం పరిశీలిస్తున్న రాష్ట్ర సహకార ప్రిన్సిపాల్, విండో చైర్మన్

దోమకొండ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి):దోమకొండ సింగిల్ విండో పరిధిలోని గ్రామాల్లో ఉన్నటువంటి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వరిధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తరలిస్తున్నట్లు విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ సహకార యూనియాన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ భూక్య వెంకన్నతో కలసి పరిశీలించారు. సెంటర్‌లో మాయిచర్‌ను మీషన్‌ద్వారా తనిఖీ చేశారు. సిరియల్ ప్రకారం రైతుల ధాన్యాన్ని కాంట చేయించడం జరుగుతుందని సీఈవో బాల్‌రెడ్డి అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ నగేష్, డైరెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

కామారెడ్డిటౌన్,నవంబరు19(ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో లక్ష్మీబాయి చిత్రపటానికి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు చాట్లవంశీ, మామిళ్ల రమేష్, ఉర్దొండ రవి, పంపరి శ్రీనివాస్, శంకర్‌రావు, సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, పిట్లరాములు, రంగరమేష్, మహేష్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌కే డిగ్రీ, పీజీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీడబ్ల్యుఓ ప్రమీల మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి జీవిత చరిత్రను అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అనంతరం టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ లలిత మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థినిలు అందరూ పూర్వకాలంలో ఉన్నటువంటి వ్యక్తుల జీవిత విశేషాలను తెలుసుకుంటూ ముందుకు కెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ జైపాల్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు షీటీంపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం బృందం ఆధ్వర్యంలో బుధవారం షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం బృందం సభ్యులు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం షీ టీం పనిచేస్తుందని, ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన, ఇబ్బందులకు గురి చేసిన తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆడవారి రక్షణ కోసం షీ టీం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. అపత్కాలంలో సేవలు అందించడానికి షీ టీం సిద్ధంగా ఉందన్నారు. డమల్ 100పై, సైబర్ క్రైంపై అవగాహన లక్పించారు. పురుషులు ఆడవారిని గౌరవిస్తూ సోదర బావాన్ని పెంపోందించుకోవలన్నారు. సైబర్ క్రైం బారిన పడితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృందం సభ్యులు కానిస్టేబుల్ సుప్రజ, శ్రీశైలం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

42 శాతం భిక్షం మాకొద్దు


జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీసీ నాయకులు

కామారెడ్డిటౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం రిజర్వేషన్ల బిక్షం తమకొద్దని బీసీ జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లాకేంద్రంలోని మునిసిపల్ కార్యాలయం వద్దనున్న మహాత్మాజ్యోతి బాపూలే విగ్రహా నికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్దిచెబుతామని అన్నారు. బీసీలకు మొదటి ముద్దాయి కాంగ్రెస్ అని, రెండో ముద్దాయి బీజేపీ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మకై బీసీ రిజర్వేషన్ల అమలుజరగకుండా కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఢిల్లీలో డిమాండ్ చేస్తే, రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అమలుచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీలనాగరాజు, కుంబాల లక్ష్మణ్ యాదవ్, కొత్తపల్లి మల్లన్న, రాజీవ్, మంజుల, రాజేందర్, రమేష్, అజీజ్, శ్రీ కాంత్, మల్లేష్, ప్రకాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

బాన్సువాడ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలోని మరుగుదొడ్లను బుధవారం మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్వహణను ఎల్లప్పుడూ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, టీపీ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్స్, బెడ్స్, కుట్టుమిషన్ల పంపిణీ

కామారెడ్డిటౌన్,జనవరి 19(ఆంధ్రజ్యోతి): పీపుల్‌ఫర్ ఇండియా సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వికలాంగ విద్యార్థులకు వీల్‌చైర్స్, బెడ్స్ అదే విధంగా మహిళలకు కుట్టుమిషన్స్ కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేపట్టారు. ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి మహిళలకు విద్యార్థులకు సహకారంగా ఉంటుందని తెలిపారు. స్వశక్తితో పైకి ఎదగడానికి వీలు కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వై.శంకర్, కార్యదర్శి కృష్ణహరి, రోటరీ సభ్యులు సుధాకర్,పీఎఫ్ఐ అరవింద్, జోసెఫ్,అనిల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించాలి


మేస్త్రీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

రాజంపేట,నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మేస్త్రీలతో ఎంపీడీవో బాలకృష్ణ సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన మేస్త్రీచార్జీలతో పాటు ఇసుక, సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఇంటి నిర్మాణానికి కావాల్సిన వస్తువులను నాణ్యతతో ఉండేలా చూడాలని తెలిపారు. తక్కువ ధరలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సరాఫరా చేయాలని, తక్కువ స్టీల్ వినియోగించేట్లుగా, సిమెంట్, ఇటుకలతో నిర్మాణాలను చేయించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌ను వినియోగించుకోవాలి

రాజంపేట,నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోడీ కోయంబత్తూర్‌లో పీఎం కిసాన్ నిధులను విడుదలచేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తెలిపారు. బుధవారం తలమడ్ల రైతువేదికలో పీఎం కిసాన్ 21వ విడుత ప్రత్యేక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద సంవత్సరానికి 6 వేలు ఎకారానికి రూ.2 వేల చొప్పున మూడు దపాలుగా రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 3లక్షల 70 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమచేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈవో బాలకిషన్, సొసైటి డైరెక్టర్ రాములు, మిల్క్‌సొసైటీ డైరెక్టర్ పండరి తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గేదె మృతి

బీర్కూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కామేశ్వర్ రావుకు గేదెలు ఉన్నాయి. అయితే రైతుకు చెందిన గేదెకు బుధవారం పాము కాటు వేసింది. కాటు వేయడం వల్ల గేదె అక్కడికక్కడే మృతి చెందింది. రోజు లాగే గేదెను మేపడానికి పశువుల కాపరి తీసుకు వెళ్లాడు. మేత మేసే క్రమంలో గేదెకు పాము కాటు వేసింది. అనంతరం కొద్ది సేపట్లో గేదె మృతి చెందింది. గేదె మృతితో లక్షా 30 వేల నష్టం వాటిల్లినట్టు బాధితుడు తెలిపాడు. గేదె ప్రతీ రోజు 10 లీటర్ల పాలు ఇచ్చేదని కామేశ్వర రావు తెలిపారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కె- ర్యాంప్
ప్రియ 35- బాహుబలి (ది ఎపిక్)
దర్శన్- జటాధర

బాన్సువాడ

మహేశ్వరి మాస్ జాతర
వెంకటేశ్వర జటాధర

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230

